నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఖలీల్‌వాడి, మే 17 : జిల్లాకేంద్రంలోని పలు ప్రాంతాల్లో నేడు (శనివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు చంద్రశేఖర్, తోట రాజశేఖర్, వీరేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పవర్‌హౌస్, తిలక్ గార్డెన్, దుబ్బ, మిర్చి కాంపౌండ్, వినాయక్‌నగర్, బోర్గాం, న్యూకలెక్టరేట్, ముబారక్‌నగర్, సుభాష్‌నగర్, అర్సపల్లి, గూపన్‌పల్లి, ఉపకేంద్రాల్లో ఉదయం 8 నుంచి 11 గంటల వరకు అంతరాయం ఉంటుందని వివరించారు. 132 కేవీ నిజామాబాద్, బోర్గాం సబ్‌స్టేషన్‌లో కూడా మరమ్మతులు ఉంటాయని, ఎన్నికల నేపథ్యంలో మరమ్మతులు చేయలేదని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

బోధన్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో..

శక్కర్‌నగర్, మే 17: బోధన్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఏఈ ఆనంద్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని విద్యుత్ కేంద్రాల్లో నెలవారీ మరమ్మతుల కారణంగా సరఫరాను నిలిపివేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాకాసీపేట్, పాత బస్‌స్టాండ్, కొత్త బస్‌స్టాండ్, సరస్వతీనగర్, శక్కర్‌నగర్, ఆచన్‌పల్లి ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ధర్నాకు తరలిన నాయకులు

ధర్పల్లి, మే 17 : రూరల్ నియోజకవర్గ పరిధిలోని డిచ్‌పల్లి హైవేపై మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శుక్రవారం చేపట్టిన ధర్నాకు ధర్పల్లి మండల కేంద్రం నుంచి నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీపీ నల్ల సారికా హన్మంత్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వరి పండించే ప్రతి రైతుకూ రూ. 500 బోనస్ అందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేతలు అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి రైతులు, ప్రజలను మోసం చేశారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు నల్ల హన్మంత్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ చెలిమెల చిన్నారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నిజాయితీ గల వారిని వీసీగా నియమించాలి

డిచ్‌పల్లి, మే 17 : నిజాయితీ గల వారికి టీయూకు వీసీగా నియమించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధానకార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. యూనివర్సిటీ బాయ్స్ హాస్టల్ వద్ద శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం టీయూకు వంద కోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు. గతంలో పాలకమండలి చేసిన నిర్ణయాలను అమలు చేయలేదని, అవినీతికి పాల్పడిన వీసీపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. సమావేశంలో నాయకులు రవీందర్, వంశీ, గోపి, రాజు పాల్గొన్నారు.

నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

మోర్తాడ్, మే17: హరితహారం కార్యక్రమం కోసం గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల నిర్వహణ విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని ఎంపీవో శ్రీధర్ కార్యదర్శులకు సూచించారు. మోర్తాడ్‌లో శుక్రవారం నర్సరీని పరిశీలించిన ఆయన పలు సూచనలు చేశారు. వర్షాకాలం వస్తున్నందున అన్ని నర్సరీల్లో మొక్కలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని సూచించారు. ఆయన వెంట జీపీ కార్యదర్శి రామకృష్ణ ఉన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

వేల్పూర్, మే 17: అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ నాగధర్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. చేతికందిన ధాన్యం తడిసి పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని, వరికి బోనస్ అందించాలని డిమాండ్ చేశారు.

కార్మికులకు దుస్తుల పంపిణీ

మాక్లూర్, మే17: వల్లభాపూర్ గ్రామ ఇటుక బట్టీలో పనిచేస్తున్న కూలీలకు మండలంలోని చిక్లీ గ్రామానికి చెందిన కొంపల్లి సాయికుమార్‌గౌడ్ శుక్రవారం దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువకులు మహేశ్, చింటు, రవి పాల్గొన్నారు.

పల్లె ప్రగతి పనుల పరిశీలన

బోధన్ రూరల్, మే17: బోధన్ మండలంలోని రాజీవ్‌నగర్ తండాలో శుక్రవారం ఎంపీవో మధుకర్ పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామంలోని కంపోస్ట్ షెడ్డు, నర్సరీ, వైకుంఠ ధామాలను ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని కార్యదర్శును ఆదేశించారు. ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలని సూచించారు.

సర్వే చేసి పంట నష్టపరిహారాన్ని చెల్లించాలి

ఖలీల్‌వాడి, మే 17 : జిల్లాలో రెండు రోజులుగా కురిసిన వానకు పంటలు దెబ్బతిన్నాయని, వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేపట్టి, రైతులకు నష్ట పరిహారం అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు కోరారు. జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. వర్షంతో చేతికొచ్చిన వరి, మక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని, నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 25 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పెద్ది వెంకట్రాములు, వెంకటేశ్, నూర్జహాన్, వెంకట్, రాజేందర్ పాల్గొన్నారు.

ఐఫోన్ పేరుతో ఆన్‌లైన్‌లో మోసం

రూ.23 వేలు పోగొట్టుకున్న బాలుడు

మోర్తాడ్, మే 17: సోషల్ మీడియాలో వస్తున్నవి నిజాలా కాదా అని తెలియక చాలామంది మోసపోతున్నారు. ఇలాంటి సంఘటనలు రోజూ జరుగుతూనే ఉన్నాయి. ఇదే కోవలో కమ్మర్‌పల్లికి చెందిన పవర్ బన్నీ అనే బాలుడు ఐఫోన్ కోసం రూ.23,696 పోగొట్టుకున్నాడు. బాధితుడు శుక్రవారం కమ్మర్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. పవర్ బన్నీ ఇన్‌స్టాగ్రామ్‌లో రూ.499కే ఐఫోన్ అనే యాడ్ చూశాడు. యాడ్‌పై క్లిక్ చేయగానే ఒక వ్యక్తి చాట్‌లోకి వచ్చి వాట్సాప్ నంబర్ అడిగి తీసుకున్నాడు. వాట్సాప్‌లో చాట్ చేస్తూ ఐఫోన్ కావాలంటే కొంతడబ్బు పంపాలని కోరగా.. నమ్మిన పవర్ బన్నీ మొదట రూ.499 యూపీఐ స్కానర్ ద్వారా పంపాడు. తిరిగి ఫోన్ డెలివరీ, షిప్పింగ్ చార్జెస్ ఇతర ఖర్చులంటూ ఇలా మరో నాలుగు దఫాలుగా మొత్తం రూ.23,696 పంపించాడు. అయినా డబ్బులు పంపాలని అవతలి వ్యక్తి డిమాండ్ చేయడంతో మోసపోయానని గ్రహించి, శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

ప్రైవేట్ దవాఖాన ఎదుట ఉద్రిక్తత

- వైద్యుల నిర్లక్ష్యంతోనే రోగి మృతిచెందాడని బాధిత కుటుంబం ఆరోపణ
- దవాఖాన ఎదుట ప్లకార్డులతో ధర్నా
- పోలీసుల ఓవరాక్షన్.. ప్రైవేట్ అంబులెన్స్‌లో మృతదేహం తరలింపు
- న్యాయం చేయాలని కోరుతూ కలెక్టర్, సీపీకి బాధితుల వినతి

దవాఖాన ఎదుట ప్లకార్డులతో ధర్నా చేస్తున్న మృతుడి కుటుంబీకులు, బంధువులు

మృతదేహాన్ని అంబులెన్స్‌లో తరలిస్తున్న పోలీసులు

కంఠేశ్వర్ / ఖలీల్‌వాడి, మే 17 : వైద్యుల నిర్లక్ష్యంతోనే పేషెంట్ మృతిచెందాడని, సంబంధిత వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దవాఖాన ఎదుట మృతుడి కుటుంబీకులు, బంధువులు శుక్రవారం ధర్నా చేశారు. బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. నవీపేట్ మండలం నిజాంపూర్ గ్రామానికి చెందిన పొట్టి నారాయణ (38) గుండె సమస్యతో ఈనెల 8వ తేదీన ఎల్లమ్మ గుట్టలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేరాడు. అతడి కుటుంబీకులు రూ. 85 వేలు డిపాజిట్ చేశారు. చికిత్స చేయాలని వైద్యులను కోరగా.. ఆపరేషన్ కోసం ఆరోగ్యశ్రీ నుంచి అప్రూవల్ రావాలని చెప్పారు. ఈనెల 16వ తేదీన వైద్యులు ఆపరేషన్ చేశారు. మరణించిన విషయం ఎవరికీ చెప్పకుండా బెడ్‌పై పడుకోబెట్టారు. కొన్ని గంటలు గడిచినా అతడు కదలక పోవడంపై కుటుంబీకులు వైద్యులను అడగగా.. అయ్యో చనిపోయాడా అంటూ వైద్యులు మాట్లాడడంతో మృతుడి కుటుంబీకులు ఆగ్రహం చేశారు. ఈ నెల 10వ తేదీన అప్రూవల్ వచ్చినప్పటికీ వివిధ కారణాలు చెబుతూ ఆపరేషన్ చేయకుండా వైద్యులు ఆలస్యం చేయడంతోనే నారాయణ మృతిచెందాడని మృతుడి కుటుంబీకులు ఆరోపిస్తూ దవాఖాన ఎదుట ప్లకార్డులతో పెద్ద ఎత్తున ధర్నా చేశారు. విషయం తెలుసుకొని అక్కడికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాన్ని దవాఖాన నుంచి తరలించాలని బాధిత కుటుంబాన్ని బెదిరించారు. వారు వినకపోవడంతో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి ప్రైవేట్ అంబులెన్స్‌లో మృతదేహాన్ని ఉంచి మృతుడి స్వగ్రామానికి పంపారు. దీంతో బాధిత కుటుంబం దవాఖాన ఎదుట నిరసన వ్యక్తం చేశారు. వైద్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు తమకు న్యాయం చేయాలని కోరుతూ బాధితులు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, సీపీ కల్మేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు.

ధర్నా చేస్తున్న చిన్నాపూర్ గ్రామస్తులు

'పట్టాలు రద్దు చేయాలి'

మాక్లూర్, మే17: అక్రమ పట్టాలను రద్దు చేయాలని కోరుతూ మండలంలోని చిన్నాపూర్ గ్రామస్తులు శుక్రవారం తహసీల్దార్ మహ్మద్ షబ్బీర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం నందిపేట్-మాక్లూర్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. వీడీసీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలోని బ్రాహ్మణ్ చెరువు భూమిని సర్వేనంబర్ 438లో రెండెకరాలు, 439 సర్వే నంబర్‌లో ఒక ఎకరం 33 గుంటలు ఆసైన్డ్, లావుణి పట్టా పేరుతో అడవిమామిడిపల్లి గ్రామానికి చెందిన దత్తాద్రి, ప్రణీత్‌కు గతంలో వీఆర్‌వోగా పని చేసిన బాలాగౌడ్ అక్రమంగా పట్టాచేసి ఇచ్చాడని, ఈ పట్టాలను రద్దు చేయాలన్నారు. పోలీసులు వచ్చి ఆందోళన విరమింపజేశారు. వీడీసీ సభ్యులు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సత్యానారాయణ, మాజీ సర్పంచ్ లక్ష్మీగంగారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

ఇందల్వాయి, మే 17 : మండలంలోని ఏకలవ్య ఆదర్శ పాఠశాల విద్యార్థులు 10వ తరగతి (సీబీఎస్ఈ) ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించారు. పాఠశాలలోని 70 మంది విద్యార్థినులు పరీక్ష రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమమార్కులు సాధించిన అమృత వర్షిణి (453/500), స్నేహ (436/500), జయశ్రీ (402/500)ని ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు శుక్రవారం సన్మానించారు.

ఇంటర్మీడియట్ విద్యార్థినికి..

ముప్కాల్, మే 17: మండల కేంద్రానికి చెందిన జక్కుల ప్రవీణ్-రమాదేవి దంపతుల కూతురు లక్ష్మి ప్రీతి ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ప్రతిభ చూపగా శుక్రవారం ఆమెను జిల్లా కబడ్డీ అసోసియేషన్ తరపున సన్మానించారు. కార్యక్రమంలో కబడ్డీ అసోయేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్ రెడ్డి, యువజన సంఘం సభ్యులు చిల్క దినేశ్, నవీన్, గోపి, సంజీవ్, వినోద్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటేది నరకడానికేనా..

రుద్రూర్, మే 17 : హరితహారంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు నరకడానికేనా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రుద్రూర్ మండలం చిక్కడ్‌పల్లి నుంచి అంబం గ్రామానికి వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తులు నరికివేశారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను ఏపుగా పెరిగిన అనంతరం నరికివేస్తున్నారు. మొక్కలు నాటిన అనంతరం వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. చెట్లుగా మారిన తర్వాత నరికివేయడంతో సమయం, ప్రజాధనం వృథా అవుతున్నదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై అంబం గ్రామ పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా తనకేమీ తెలియదని, చెట్లు నరికిన స్థలం తమ పంచాయతీ పరిధిలోకి రాదని సమాధానం ఇచ్చారు.

అంబం గ్రామశివారులో రోడ్డుకు ఇరువైపులా నరికివేతకు గురైన చెట్లు

డిగ్రీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

ఈ నెల 21 నుంచి జూన్ 15 వరకు పరీక్షలు

డిచ్‌పల్లి, మే 17 : డిగ్రీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని టీయూ రిజిస్ట్రార్ యాదగిరి అన్నారు. వర్సిటీలో వివిధ పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పరీక్ష కేంద్రాల్లో చీఫ్ సూపరింటెండెంట్లుగా వ్యవహరించే వారు సమయానికి పరీక్షా కేంద్రంలో ఉండాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర పనులు ఏమైనా ఉంటే అక్కడ పనిచేసే మరో అధికారికి లిఖితపూర్వకంగా బాధ్యతలు అప్పగించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు. ఈనెల 21 నుంచి జూన్ 15వ తేదీ వరకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని 38 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 2, 4, 6 సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలకు సుమారు 24 వేల మంది, 1, 3, 5 సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలకు 14 వేల మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రశ్నాపత్రం డౌన్‌లోడ్ చేసే సమయంలో యూనివర్సిటీ నియమించిన అబ్జర్వర్‌తోపాటు ప్రిన్సిపాల్, చీఫ్ సూపరింటెండెంట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ సారి నిర్వహించే పరీక్షలకు ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇన్విజిలెటర్లు సెల్‌ఫోన్లు వినియోగించవద్దని సూచించారు. ముందస్తు సమాచారం ఇచ్చినప్పటికీ కొంతమంది ప్రిన్సిపాళ్లు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సమావేశానికి గైర్హాజరుకావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా ప్రిన్సిపాళ్ల నుంచి వివరణ కోరాలని ఆడిట్‌సెల్ అధికారులకు సూచించారు. సమావేశంలో పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య అరుణ, అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ గంట చంద్రశేఖర్, జాయింట్ డైరెక్టర్ అతీఖ్ సుల్తాన్ ఘోరీ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రిజిస్ట్రార్ యాదగిరి

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

రెంజల్, మే 17: గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూడాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో తాగునీటి సమస్యపై జీపీ కార్యదర్శులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. మరమ్మతులు చేపట్టిన పనులకు అత్యవసర (ఎస్‌డీఎఫ్) ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా చెల్లింపులు చేపడుతామని ఎంపీడీవో పేర్కొన్నారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ మున్నీ నాయక్, ఏఈఈ గబ్బర్‌సింగ్, జీపీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చెరువును పరిశీలించిన అధికారులు

బోధన్, మే 17: పట్టణానికి ఆనుకుని ఉన్న బెల్లాల్ చెరువులో నీటి మట్టం తగ్గుతుండడడంతో మున్సిపల్ అధికారులు శుక్రవారం సందర్శించారు. చెరువు పరిస్థితిపై ఉన్నతాధికారులకు నివేదిక పంపాలని నిర్ణయించారు. సుమారు లక్షకు పైగా ఉన్న పట్టణ జనాభాకు తాగునీరు అందించేందుకు ఈ చెరువే ఏకైక వనరు.. రానున్న రోజుల్లో పట్టణంలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాల్సిన అవసరముంది.

బైబిల్ స్కూల్ శిక్షణ ప్రారంభం

బోధన్, మే 17: పట్టణంలోని శక్కర్‌నగర్‌లో ఉన్న సీఎస్ఐ చర్చిలో వేసవి సెలవుల (వేకేషన్) బైబిల్ స్కూల్‌ను ఆ చర్చి ఫాదర్ రెవరెండ్ ప్రభాకర్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో చర్చి కమిటీ ప్రతినిధులు డి.జ్యోతిరాజ్, ఎడ్వర్డ్, సుదీప్, జోత్స్న, అనిల్ పాల్గొన్నారు.

జీలుగ విత్తనాల పంపిణీ ప్రారంభం

రెంజల్, మే 17: రెంజల్ మండలంలోని రెంజల్, దూపల్లి సహకార సంఘం కార్యాలయాల్లో శుక్రవారం రాయితీ జీలుగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపారు. 60 శాతం రాయితీపై విత్తనాలను అందిస్తున్నామని, మొదటి రోజున దూపల్లి సహకార సంఘంలో 12 బస్తాలు, రెంజల్‌లో 77 బస్తాలు పంపిణీ చేశామని ఏవో తెలిపారు. సీఈవోలు జీవన్‌రెడ్డి, రాముగౌడ్, ఏఈవోలు కవిత, ప్రసాద్ పాల్గొన్నారు.

అందుబాటులో విత్తనాలు

బోధన్ రూరల్, మే 17: పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని బోధన్ ఇన్‌చార్జి ఏడీఏ సంతోష్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 30 కేజీల బస్తా రూ.1116కు లభిస్తుందని తెలిపారు. విత్తనాలను బోధన్, కల్దుర్కి, సాలూర, పెగడాపల్లి సొసైటీల్లో తీసుకోవాలని కోరారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 10 మందిపై కేసు

- ఒకరికి 12 రోజుల జైలు శిక్ష

వినాయక్‌నగర్, మే 17 : జిల్లాకేంద్రంలో ట్రాఫిక్ పోలీసులు ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 10 మంది వాహనదారులపై కేసులు నమోదు చేశారు. వారికి ట్రాఫిక్ సీఐ వెంకటనారాయణ కౌన్సెలింగ్ నిర్వహించిన అనంతరం శుక్రవారం మార్నింగ్ కోర్టులో సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎంఎం. అలీ సిరాజ్ ఎదుట హాజరుపర్చారు. 9 మంది వాహనదారులకు రూ.16 వేలు జరిమానా విధించారు. మరో వాహనదారుడికి 12 రోజుల జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారని నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నారాయణ వెల్లడించారు.

జాబ్ ఫేయిర్‌కు విశేష స్పందన

అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న కంపెనీ ప్రతినిధులు

ఖలీల్‌వాడి, మే 17 : జిల్లా కేంద్రంలోని ఎస్‌వీ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన జాబ్ ఫేయిర్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. జిల్లావ్యాప్తంగా 400 మంది విద్యార్థులు జాబ్ ఫేయిర్‌లో పాల్గొన్నట్లు ప్రిన్సిపాల్ అంబోజి హరిప్రసాద్ తెలిపారు. టాటా ఎలక్ట్రానిక్, రిలయన్స్ అడ్డా, పేటీఎం, యాక్సిస్ బ్యాంక్, ఫాక్స్ కాన్, నిజామాబాద్ వరుణ్ మోటార్స్ తదితర కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారని తెలిపారు. 100 మందికి పైగా విద్యార్థులకు ఉద్యోగాలకు ఎంపికైనట్లు చెప్పారు.

జగదాంబ మాత ఆలయ వార్షికోత్సవం

చందూర్, మే 17 : మండలంలోని కారేగాంలో జగదాంబ, సేవాలాల్, రాంరావ్ మహరాజ్ మహరాజ్ ఆలయ 20వ వార్షికోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పౌరా నుంచి బాబూసింగ్ మహరాజ్ హాజరై ప్రత్యేక పూజలు, చేశారు. కామారెడ్డి జిల్లా బంజారా సేవాసంఘం అధ్యక్షుడు బద్యానాయక్, గ్రామపెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

ధర్పల్లి, మే 17 : మండలంలోని హోన్నాజీపేట్‌లో ఉపాధిహామీ కూలీలు చేపడుతున్న మట్టి రోడ్డు పనులను ఎంపీడీవో బాలకృష్ణ శుక్రవారం పరిశీలించారు. అనంతరం కోటాల్‌పల్లిలో చెక్‌డ్యామ్ వద్ద పూడికతీత తొలగింపు పనులను పరిశీలించారు. ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని సూచించారు.

నర్సరీ, కంపోస్ట్‌షెడ్లు..

ఇందల్వాయి, మే 17 : మండలంలోని గన్నారం, దేవీతండా, చంద్రాయన్‌పల్లి గ్రామాల్లో నర్సరీలు, కంపోస్ట్ షెడ్లను ఎంపీడీవో అనంతరావు పరిశీలించారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో డ్రైనేజీ, ఇతర పనులపై కార్యదర్శులు దృష్టి సారించాలని, మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎంపీవో రాజ్‌కాంత్‌రావు, కార్యదర్శులు ఉన్నారు.

పైప్‌లైన్ లీకేజీ పనులు..

చందూర్, మే 17 : మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన పైప్‌లైన్ లీకేజీ పనులను బోధన్ డివిజినల్ పంచాయతీ అధికారి సాయిబాబా శుక్రవారం పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేసి, ఆస్తి పన్నుల వసూళ్ల వివరాలపై ఆరా తీశారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ఆర్మూర్‌టౌన్,మే17: కాలనీల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాజుకు బీజేపీ నాయకులు శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ పలు కాలనీల్లో రోడ్ల, నూతన డ్రైనేజీలు నిర్మించాలని కోరారు. డ్రైనేజీల్లోని పూడిక తీత పనులు చేపట్టాలని, ఓపెన్ జిమ్‌ల వద్ద సమస్యలను పరిష్కరించాలని కోరారు.

'ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరండి'

స్పెషల్‌డ్రైవ్‌లో పాల్గొన్న ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు

ఆర్మూర్ టౌన్, మే 17: పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులు ప్రవేశాలు పొందాలని కోరుతూ అధ్యాపకులు శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినుల ఇండ్లకు వెళ్లి సౌకర్యాలను వివరించారు. అధ్యాపకులు నవీన్, సవిత పాల్గొన్నారు.

రాష్ట్ర అవార్డుకు ట్రాన్స్‌కో అధికారుల ఎంపిక

ఏడీ సుహాసిని, ఏఈ ప్రవీణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న అధికారులు

నవీపేట, మే 17: మండల కేంద్రంలో సేవలు అందించిన ట్రాన్స్‌కో ఏడీ సుహాసిని, ఏఈ ప్రవీణ్‌కుమార్ టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి(ఐఏఎస్) ఉత్తమ రాష్ట్ర అవార్డుకు ఎంపిక చేశారని నిజామాబాద్ డీఈ శ్రీనివాస్ పేర్కొన్నారు. అవార్డుకు ఎంపికైన వారిని శుక్రవారం మండల కేంద్రంలో నిజామాబాద్ డీఈ, అధికారులు సన్మానించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడీ సహాసిని ద్వితీయ ర్యాంక్‌లో నిలిచారని, జిల్లా వ్యాప్తంగా 60 సెక్షన్ల పరిధితో ఏఈ ప్రవీణ్‌కుమార్ మొదటి ర్యాంక్ సాధించారని అన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist.Nizamabad** agreed to accord Loan to **Sandeep Vemulapally S/o Vemulapally Raja Rao,** Occ: Business, R/o Flat No.302, Plot No.240, Sai Sravani Arcade, Samantha Nagar Road No.2, Near Little Flower School, Kukatpally, Medchal – Malkajigiri (Dist) (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The Existing Open place (Dismantle Hut) bearing G.P.No.6-95, assessment No. 1044, situated at Krishna Nagar H/o Makloor Village, Mandal Makloor, Dist: Nizamabad, admeasuring 1452 Sq.yds or 1214.01 Sq.Mtrs within the limits of Gram Panchayat Makloor Village, under the Jurisdiction of Regn.Sub Dist Nizamabad Rural and Regn.Dist Nizamabad [Subject Matter of the Regd. Release Deed Doct No.2484/2024 Dtd. 19.03.2024 SRO Nizamabad Rural].

As Bounded by: North :: Land of Y.Saradhi, **South::** Land of Y.Venkateshwar rao, **East::** Land of Y.Sushma, **West ::** Road

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409

నెలాఖరులోపు పనులు పూర్తి చేయాలి

మోర్తాడ్/భీమ్‌గల్, మే17: ఈనెలాఖరు వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని మండల స్థాయి అధికారులను అడిషనల్ కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. శుక్రవారం కమ్మర్‌పల్లి మండలంలోని బషీరాబాద్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న విద్యుదీకరణ పనులు, హాసాకొత్తూర్‌లోని ప్రభుత్వపాఠశాలలో అమ్మ